
# రుమాలుమీది గులాబి




'ఏమండీ! ఓ గులాబి కోసుకోనిస్తారూ!'

రాసుకుంటున్న వాడిని తలెత్తి చూశాను—

రెండు జళ్ళు, నీలం ఫ్రాకువేసుకొని, తెల్లగా బొద్దుగా ఆరేడేళ్ళమ్మాయి ఎదురుగా నిల్చొంది. భయపడుతున్న కళ్ళతో ఉన్న ఆ అమ్మాయిని చూస్తే ముద్దేసింది.

ఆ పిల్లని అంతకు ముందెన్నడూ మా యింటి ప్రాంతాల్లో నేను చూడలేదు.

'ఎవరమ్మాయివమ్మా నువ్వు'— చిన్నగా నవ్వుతూ అడిగేను.

'రాజారావు గారమ్మాయినండీ మా నాన్నారు బ్యాంక్‌లో పన్జేస్తారు. మా నాన్నారికి ట్రాన్స్ఫరయితే గుంటూరు నుంచొచ్చాం అదే మా ఇల్లు ఆ అమ్మాయి గబ గబా చెప్పేసింది ఎదురుగా ఉన్న యిల్లు చూపిస్తూ.

మా వాకిట్లో గులాబిచెట్టు ఆ రోజే పూయడం మొదలెట్టింది. మొదట పూసిన పూలు దేవుడికి పెట్టాలని. ఆ చెట్టు మొగ్గలేసినప్పటి నుండి మా అమ్మ అను కుంటున్నది. కాని.అమాయకంగా అడుగు తున్న ఆ పిల్లని చూస్తే 'వద్దు' అని చెప్పలేక పోయాను ఆరోజు విచ్చిన పూలలో ఒకటి కోసి ఆ పిల్ల కిచ్చాను.

'నీ పేరేంటి పాపా'—అన్నాను ఆ అమ్మాయిని దగ్గరకు తీసుకుంటూ.

'రాధ'—చక్రాల్లా కళ్ళు తిప్పింది.

'నీకు గులాబి ఇచ్చాను మరి నాకేం ఇస్తావ్'—అన్నాను ఆ పిల్ల మొహం లోకి చూస్తూ.

'నా దగ్గరేముంది ఇవ్వటానికి.' ఆ పిల్ల జాలిగా మొహం పెట్టింది.

'ఒక్క ముద్దిస్తావా'

'ఓ' అంది రాధ.

రాధని ఓ ముద్దెట్టుకున్నాను.

'వస్తానండి. నేను బడి కెళ్ళాలి. మళ్ళీ రేపొస్తాను. నవు స్తే'—అంటూ తుర్రున పరుగెత్తింది రాధ.

నాకు ఆ అమ్మాయిని చూస్తే ముచ్చ టేసింది. ఒక్క క్షణం నా మనసులో చచ్చిపోయిన మా చెల్లాయి జాపీ మెది లింది.

నా తర్వాత చాలాకాలానికి మా ఇంట్లో జానకి పుట్టింది. అప్పటిదాకా ఒంటరి గాడినైన నేను. నాకూ ఓ చెల్లెలు పుట్టే సరికి విపరీతంగా సంబర పడిపోయాను అతి గారాబంగా మా జానకిని పెంచాం. కాని విధి మా ఆనందాన్ని చూసి ఓర్చ లేకపోయింది. జానకిని ఆరో సంవత్సరం జరుగుతుండగా మశూచివల్ల మమ్మిల్ని వదిలి వెళ్ళిపోయింది.

జానకి పోవడంతో నేను దాదాపు పిచ్చి వాణ్ణయి పోయాను నాకు మళ్ళీ ఆ యింట్లో వంటరి జీవితం ప్రారంభమైంది మానసికంగా అమ్మ గూడా బాగా క్షీణించి పోయింది. పైకి కనబడకుండా నాన్నగారు లోలోపలే కుమిలిపోయారు మేము జానకిని పూర్తిగా మర్చిపోవడానికి చాలా కాలం పట్టింది.

అప్పటినుండి చిన్న పిల్లలను చూసి నప్పుడల్లా మాకు చాలాసరదాగా ఉండేది. రాధని చూసిన మొదటి క్షణంలోనే నాకు ఆ పిల్లలో మా జానకి కనిపించింది.

అలా గులాబితో పరిచయమైన రాధ ప్రతిరోజూ మా ఇంటికి వచ్చేది నేను రోజూ గులాబీలు కోసిస్తూండేవాణ్ణి. రాధ నాకు రోజూ ఓ ముద్దు ఇస్తూండేది. మా ఇంట్లో పిల్లలానే రాధ మాతో బాగా కలిసి పోయింది.

ఒకరోజు రాధ నన్ను వాళ్ళింటికి పిల్చుకెళ్ళింది. వాళ్ళ నాన్నగారిని అమ్మ గారిని నాకు పరిచయం చేసింది.

'మా రాధ ప్రతిరోజూ మీకు ఓ పెద్ద 'న్యూసెన్సు' అయిపోయిందనుకుంటాను' అన్నారు రాజారావుగారు నవ్వుతూ.

'అలా ఎప్పటికి అనుకోకండి. రాధను చూస్తుంటే పోయిన మా జానకి గుర్తు కొస్తుంది. రాధ ఒకరోజు రాకపోతే మా

కేం తోచదు' అన్నాను నేను.

రాధవల్ల మా రెండు కుటుంబాలు బాగా సన్నిహితమై పోయినయ్ రోజూ నేను రాధకి గులాబీ లివ్వడం. రాధ నాకు ముద్దివ్వడం అలవాటయి పోయింది.

'మిమ్మల్ని మామయ్యా! అని పిలుస్తాను మీరేం అనుకోరుగా' అంది రాధ ఓ రోజున నా టేబుల్‌మీద విల్చొని

నాకు చాలా ఆనందం వేసింది.

'నేనేం అనుకోను రాధా! నీ యిష్ట మొచ్చినట్లు పిలు' అన్నాను.

ఆ రోజునుండి రాధనన్ను మామయ్యా అని పిల్చేది. గంటల కొద్దీ ఏవేవో కబుర్లు చెపుతూ మా ఇంట్లోనే గడిపేది.


మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సా
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

OOL-327/1 TO


'మామయ్యా!' 'అపోలో లో చంద మామ దగ్గరకెళ్ళటానికి టిక్కెట్లు ఎంత?' అంది రాధ ఓ రోజు

నాకు నవ్వొచ్చింది

'ఎంత టికెట్టు పెట్టాలో ఇంకా తేల్చలేదు.' అన్నాను. ఆ పసిహృదయా నికి అంతకంటే ఎలా చెప్పాలో నాకు తెలియలేదు.

"రేడియోలో మనుషులు కూచుని మాట్లాడతారా! 'చైనావాళ్ళు మనతో ఎందుకు యుద్ధం చేస్తున్నారు? నెహ్రూ గారికి పిల్లలంటే ఎందు కిష్టం! ఆయనకి పిల్లలు లేరా!-గాంధిగారికి గుడ్డలు లేవా. ప్రతి ఫోటోలోనూ ఒక్క పంచెతోనే కనిపిస్తారు?..."

ఇలా రకరకాలుగా రాధ అనేక ప్రశ్నలు వేసేది. అన్నిటికి ఏవో సమా ధానాలు చెప్పి ఆ పసిహృదయాన్ని సంతృప్తి పరుస్తూండే వాణ్ణి

సంవత్సరం గడిచిపోయింది—


నా ఇంజనీరింగ్ కోర్సు పూర్తయింది. వాల్తేరులోనే ఉద్యోగంలో చేరాను

ఆ రోజు ఉదయం పది గంటలైంది రోజూ నిద్రలేవగానే గులాబీల కోసం వచ్చే రాధ ఆరోజు పదిగంటలయినా రాక పోయేసరికి రాధకోసం ఉంచిన గులాబీలు తీసుకొని వాళ్ళింటికి వెళ్ళాను.

'రండి రాధకి తీవ్రంగా జర్వం తగి లింది. అందుకే ఇవాళ రాలేకపోయింది'- నన్ను చూడగానే రాజారావు గారన్నారు.

గదిలో మంచంమీద రాధపడుకోనుంది.

'రా మామయ్యా! ఇవాళ జ్వరం తగ్గి లింది. అందుకే రాలేకపోయాను. బడికి కూడవెళ్ళలేదు. గులాబీ తెచ్చావా!' అంద



రాధ నీరసంగా.

రాధ మంచంమీదే నేనూ కూర్చున్నాను. నే తీసికెళ్ళిన గులాబీలు అంత జ్వరంలోనూ తల్లో పెట్టుకుంది.

'జ్వరం 102 దాకా ఉందండి. ప్రొద్దునే డాక్టర్‌కి చూపించాను. ఆయన ఇంజక్షన్లు, టేబ్లెట్లు యిచ్చాడు' అన్నారు రాజారావుగారు.

నేను కాసేపు కూర్చోని వచ్చేశాను.

అలా ప్రారంభమయిన జ్వరం చివరికి టైఫాయిడ్‌లోకి దిగింది. రోజూ కేప్సిల్సు, ఇంజక్షన్లు ఇస్తున్నాడు.

టైఫాయిడ్ అనేసరికి నా గుండె దడదడలాడింది. ఆ రోజు నుండి నాకేం తోచలేదు. నిద్ర లేవగానే నవ్వుతూ కనిపించే రాధ, రోగిగా పీక్కుపోయిన మొహంతో మంచంలో పడుకుంటే నాకు చాలా బాధేసింది. ఒక్కసారి పక్కలో పడుకున్న జానకి కళ్ళలో మెదిలింది. నా గుండె ఝల్లుమంది. రాధకి త్వరగా జ్వరం తగ్గించమని చిన్న పిల్లాడిలా భగవంతుణ్ని ప్రార్థించాను.

రోజూ ఆఫీసు నుంచి రాగానే రాధ మంచం ప్రక్కనే కూర్చునేవాణ్ని. పొద్దు పోయిందాకా అక్కడే ఉండి ఏవో కబుర్లు చెప్తూ రాధ నిద్ర పోయిం తర్వాత నేను ఇంటికొచ్చేవాణ్ని.

'మావయ్యా! నాకీ జ్వరం తగ్గదా-' అంది రాధ కన్నీళ్ళతో. జ్వరం తగిలి అప్పటికి పది రోజులు.

ఆ మాటలు వినగానే నాకు చాలా బాధేసింది. 'ఛ! ఊరుకోమ్మా! తగ్గకేం చేస్తుంది. ఇహ రెండ్రోజుల్లో పూర్తిగా తగ్గిపోతుంది. తప్పు! ఏడవగూడదూ!-

అన్నాను రాధ కన్నీళ్ళు తుడుస్తూ.

'నాకు హాయిగా తిరగాలనుంది మావయ్యా! మన గులాబి చెట్టు చూసి చాలా రోజులయింది. మా బళ్ళో పాఠాలన్నీ అయిపోతుంటయ్. మళ్ళీ అవన్నీ నాకెవరు చెప్తారు' అంటూ భోరున ఏడ్చేసింది.

కాసేపు రాధని ఊరడించి నేను వచ్చేశాను. తర్వాత కొద్ది రోజులకే రాధకి జ్వరం తగ్గుముఖం పట్టింది. పథ్యం తిన్న రాధ క్రమ క్రమంగా కోలుకోడం ప్రారంభించింది. దాదాపు నెల రోజులకిగాని రాధ మొహంలో వెనకటి కళ రాలేదు.

రాధ మంచమెక్కినప్పటి నుండి నేనే రోజూ గులాబీలు తీసుకెళ్ళి ఇస్తుండేవాణ్ని. అంత జ్వరంలోనే నేను గులాబీలు తీసుకు రాకపోతే చాలా బాధపడేది. అందుకే క్రమం తప్పకుండా తీసికెళ్ళేవాణ్ని. జ్వరం తగిలినప్పుడు పూలు పెట్టుకోగూడదంటే, పక్కనే పెట్టుకుని చూసుకుంటాననేది. ఆమెకూ గులాబీలకి గల బంధం అలాంటిది.

గులాబీల కోసం రాధ వెనుకటిలాగా మా యింటికి రావడం మళ్ళీ మొదలయింది.

'బళ్ళో పాఠాలు యీ నెల రోజుల్లోనూ చాలాఅయిపోయాయ్ మావయ్యా! నాకు ఆ పాఠాలన్నీ చెప్పవూ!' అని దీనంగా మొహం పెట్టి అడిగింది. ఆ చిన్న కోరికను కాదనలేకపోయాను.

ఆరోజు నుండి రాధకి రాత్రిపూట పాఠాలు చెప్పేవాణ్ని.

అయిదు నెలలు గడిచిపోయినయ్— రాధ మామూలుగా వెనుకటి రాధ అయింది. వెనుకటి చలాకీతనం, ఉత్సాహము రాధ మొహంలో కనిపించినయ్.

మార్చిలో నా పెళ్ళి నిశ్చయమైంది.

నా పెళ్ళి జరుగుతుందంటే రాధ సంతోషానికి హద్దులు లేకుండా పోయింది. పెళ్ళి పెద్దలాగా ఆ నాలుగు రోజులూ తెగ తిరిగింది. రాజారావుగారూ ఆయన భార్య కూడా నా పెళ్ళి తతంగం పూర్తయ్యే దాకా మా యింట్లోనే వున్నారు.

ఆ రోజు ఉదయం పది గంటలైంది.

పేపరు చూస్తూ వాకిట్లో కూర్చున్నాను. నీలం ఫ్రాక్ వేసుకుని బడికి పోతూ రాధొచ్చింది.

'ఏం రాధా పొద్దున్నే గులాబి కోసం రాలేదేం!' అన్నాను.

'ఇవ్వాల్టినుంచి గులాబీలు నాకెందుకిస్తావయ్యా! అత్తయ్యొచ్చిందిగా—ఆమెకిస్తావ్. ఇక నుంచి మేము కనపడ్తామా. మాతో మాట్లాడతావా.' వెక్కిరింపుగా అంది రాధ.

రాధ మొహం చూస్తే నవ్వొచ్చింది నాకు.

'అలా ఎవరు చెప్పారు నీతో.'

'ఎవరు చెప్పాలి నాకు తెలియదూ! పెళ్ళంటే ఏమిటి మావయ్యా- ''ఒకళ్ళతో స్నేహం తెంచేది మరొకళ్ళతో స్నేహం పెంచేది'' అని మొన్న మా టీచరన్నారు తెలుసా!'' అంది రాధ చేతులు తిప్పుతూ పెద్ద ఆరిందానిలాగా.

ఏడేళ్ళ రాధకి పెళ్ళి మీద అంత అభిప్రాయం వున్నందుకు నాకు ఆశ్చర్యం కలిగింది.

''ఇహ ఉపన్యాసాలాపి పుస్తకం తీసుకుని బడికెళ్ళు. ఇప్పటికే పది గంటలు

Bensons 286C/6 TEL

# మీరు త్రాగే కాఫీ చిక్కగా, కమ్మగా, స్ట్రాంగ్‌గా మరియు క్షణంలో కావాలంటే...

## బ్రూ

మీకు కావల్సింది అదే






బ్రూక్ బాండ్

## బ్రూ ఇన్‌స్టంట్

కాఫీ చికరీ బ్లెండ్

చిక్కని, స్ట్రాంగ్
కాఫీ చికరీ బ్లెండ్
క్షణంలో తయారౌతుంది!
సేద తీర్చి, ఉల్లాసాన్నివ్వటంలో
దాన్ని మించినది లేదు

దాటింది'' చిన్నగా మందలించాను.

'అదిగో చూశావా! అప్పుడే పరాయి వాళ్ళ మీద నిర్లక్ష్యం కనిపించింది. రోజూ నువ్వే పూలు కోసిచ్చేవాడివి. ఇవాళ 'కోసుకో' అన్నావ్! 'రేపు' పిల్లేదమ్మాయ్! మా ఆవిడకి కావాలి' అంటావ్-ప్-ఏం చేస్తాం-సరే కానీ వెళ్ళయినవాడివి నిన్ను కష్టపెట్టకూడదులే, ఇవాళే ఆఖరి పువ్వు కోసుకెళ్తా రేపట్నుంచి పూలకి కూడా రాను. అంటూ రాధ బయటికి పరుగెత్తింది

గులాబి కోసుకొని తల్లో పెట్టుకుని మళ్ళీ నా దగ్గర కొచ్చింది.

'వెళ్ళొస్తా మావయ్యా! టా! టా!'

'రాధా! నా మామూలేది!'

రాధ నా దగ్గరగా వచ్చింది.

'ఇంకా మా ముద్దులెందుకు బాబూ! సరే కానీ!-ఇదే ఆఖరి ముద్దు, రేపట్నుంచి నేను ముద్దివ్వను-నువ్వు పూలివ్వవు!

రాధ పదే పదే అలా అనటం నాకు కొంచెం బాధ కలిగించింది. అసలాపూట రాధ ప్రవర్తనే నాకు వింతగా తోచింది.

'తప్పు రాధా! అలా మాట్లాడకూడదు. ఏం జరిగినా మన స్నేహానికి ఆటంకం కలగదమ్మా' అంటూ ఆప్యాయంగా ముద్దెట్టుకున్నాను.

'మావయ్యా!' రాధ కళ్ళల్లో నీళ్ళు తిరిగినయ్.

'నిజంగానా మావయ్యా! అత్తయ్య రావడంవల్ల నువ్వు నాతో ఎప్పటిలాగా మాట్లాడవనుకున్నాను. నాకు గులాబీలు ఇహ మంచి ఇవ్వవనుకున్నాను నిజంగా నాకు రోజూ మామూలుగా గులాబిలిస్తావా!' రాధ ఏడ్చేసింది

రాధ కళ్ళనీళ్ళు చూస్తే నా కళ్ళలో కూడా నీళ్ళు తిరిగినయ్.

'రాధా! తప్పు. అలా ఏడవకూడదు' రాధని కాసేపు సముదాయించాను. నేను లోపలే దిగమింగుకుంటూ.

'నన్ను మర్చిపోనని ఒట్టెయ్'-రాధ కన్నీళ్ళు తుడుచుకుంటూ అంది.

అలాగే రాధా! నిన్ను జీవితంలో మర్చిపోను' ఆ పసిచేతులో చెయ్యివేసి తృప్తిపరిచాను.

'వస్తామావయ్యా పదిదాటింది టా! టా'—అంటూ రాధ బయటకు పరుగెత్తింది.

రాధను చూస్తే నా హృదయం ఆ వేదనతో కొట్టుకులాడింది రాధ ఎవరు?—నేనెవరు? కేవలం గులాబీలతో ప్రారంభమయిన మా పరిచయం విడదీయని అనుబంధంగా నిలిచిపోయింది.


రాధనిగురించి ఆలోచిస్తున్న నేను బయట ఏదో గొడవ, కేకలు వినబడ్డంతో బయటకు వెళ్ళాను

లారీకింద ఎవరో పడిపోయారని జనమంతా గుమికూడారు. కొంచెం దూరంలో ఓలారీ ఆగివుంది.

'లారీకిందపడ్డదెవరు' - ఒకాయన్ని అడిగాను. ఆయన ఎవరో ముసలాడన్నారు. మరోకాయనకాదు ఎవరో కాలేజి స్టూడంటన్నాడు. ఇలా రకరకాలుగా ఎవరికితోచింది వారు చెప్తున్నారు.

జనాన్ని తోసుకుని ముందుకెళ్ళా.

ఎదురుగా కనిపించిన దృశ్యం చూసేసరికి నా తల తిరిగిపోయింది. భూమ్యాకాశాలు ఏకం అయినట్లనిపించింది.




నెత్తురు ముద్దగా జనం మధ్యలో రాధ పడి ఉంది!

మెళ్లో పుస్తకాల తెల్లసంచి. తల్లో గులాబి వీలంప్రాపు-అన్నీ నెత్తురుతో తడిసిపోయినయ్ మెడ మధ్యగా టైరు పోవడంతో గుడ్లు బయటకొచ్చి అందాలు చిందే నా రాధ మొహం భయంకరంగా ఉంది.

'రాధా!'—అని కేక పెట్టడం మాత్రం నాకు తెలుసు తర్వాతేం జరిగిందో నాకు తెలియదు.

నేను కళ్ళుతెరిచి చూసేటప్పటికి అమ్మ విసనకర్రతో విసురుతున్నది. నా భార్య, నాన్నగారు కొంచెం దూరంలో నిల్చొన్నారు.

నేను చూసిన భయంకర దృశ్యం కలలో అనుకున్నాను. కాని అది కలకాదు! నిజమే!

బడికి త్వరగా వెళ్ళాలని పరుగెత్తిన రాధ. పక్కనుండి వేగంగా వస్తున్న లారీని చూడలేదు.

ఏ నిమిషాన రాధ ఆమాట అన్నదో అది అక్షరాలా నిజమైంది! ఆ రోజు నేనామెకిచ్చిన ఆఖరి గులాబి ఆమె నాకిచ్చిన ఆఖరిముద్దు.

రాధ మరణంతో నాలో ఏర్పడ్డ, ఆ వేదననూ, బాధనూ, దుఃఖాన్నీ ఎలా అణుచుకోవాలో అర్థంకాలేదు. మానసికంగా చాలా కృంగిపోయాను. ఏపని చేస్తున్నా రాధ నవ్వు మొహం కనిపించేది. రాధతో అలవాటయిన ఆ వాతావరణంలో ఉండలేక, కొన్నాళ్ళు సెలవుపెట్టి అక్కడా, ఇక్కడా తిరిగాను. ఇంతలో నాకు హైదరాబాద్ ట్రాన్స్ఫరయింది.

రాధ పోవడంతో రాజారావుగారి గుండె బద్దలైంది. ఆయన భార్య దిగులుతో మంచంపట్టి కొద్దిరోజులకే ఆయన్ను పూర్తిగా ఏకాకిగాచేసి పోయింది. ఒకదానివెంట మరొకటిగా తగిలిన దెబ్బలతో రాజారావుగారు కోలుకోలేక పోయారు. మానసికంగా పూర్తిగా చెడిపోయి పిచ్చివాడిగా

తన తమ్ముడుదగ్గర నెల్లూరులో ఉన్నారు.

స్వంత చెల్లెలు జానకి పోయినపుడు త్వరలో కోలుకో గలిగాను. కాని రాధని మరిచిపోలేక పోయాను. ఆమెతో నాకు కలిగిన పరిచయం, మా మధ్య పెనవేసు కున్న అనుబంధం అలాంటిది.

నేను పెళ్ళి చేసుకోబోతే రాధ నాకు దక్కేదేమో రాజారావుగారి జీవితం. కుటుంబం నా కవం కాకుండా ఉండేవేమో అని నాకు ఈ నాటికీ అనిపిస్తుంది.

'పెళ్ళి ఒకళ్ళతో స్నేహం పెంచు తుంది-మరొకళ్ళతో స్నేహం తెంపు తుంది,-అని రాధ చెప్పిన మాటలు నిజమే ననిపించినయ్!




నేను రాధని మర్చిపోలేను. ఆమె నా జీవితంలో చెరగని ముద్ర వేసింది. చిన్న పిల్లలు దేవుడితో సమానమన్నారు. నే నామెను దేవతగా కొలుస్తాను. అందుకే నేను రోజూ ఆమె ఫోటోకి ఓ గులాబీని సమర్పిస్తాను ఆమెమీద ఏర్పడ్డ ఈమమత ఏనాటి పూర్వజన్మ ఫలమో నేను చెప్ప లేను.

• • •

రాంబాబు కళ్ళు తుడుచుకుని మళ్ళీ ప్రారంభించాడు.

'పెళ్లి చేసుకున్న తర్వాత ఆమెను మరచిపోతాననే భ్రమనూ, అనుమానాన్ని పోగొట్టటానికి ఇప్పుడు రాధలేదు' ఆమె ఆత్మయినా సన్నర్థం చేసుకుంటుందనే ఆశతో మా పెద్దబ్బాయికి 'రాధాకృష్ణ' అని పేరు పెట్టుకున్నాను. ఆమె జ్ఞాపకం అనుక్షణం నాతో ఉండాలనే ఇలా నా జేబు రుమాళ్ళ మీద గులాబీలు కుట్టిం చాను.'

రాంబాబు కళ్ళనుంచి నీళ్ళు జలజలా రాలాయ్ 'నీ జేబురుమాళ్ళ మీద గులాబీ పూలెందుకు కుట్టించావ్' అని నేను సరదాగా అడిగిన ప్రశ్న వెనుక ఇంత కథ దాగుందనుకోలేదు.

'నన్ను క్షమించు రాంబాబూ! నే నడిగిన సరదా ప్రశ్న నీగత స్మృతులు తవ్వి నీకు బాధ కలిగిస్తుందనుకోలేదు. అయామ్ సో సారీ!' అన్నాను.

రాంబాబు నిర్వికారంగా ఓ నవ్వు నవ్వాడు. •